# ఏపీఎన్‌జీవో సభల పోస్టర్ ఆవిష్కరణ



మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు వేణు, వనిత, ఎంపీ భరత్ రామ్, కలెక్టర్ మాధవీలత

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): విజయవాడలో ఈనెల 21, 22వ తేదీల్లో జరిగే ఏపీఎన్‌జీవో అసోసియేషన్ 21వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీహెచ్ శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్, కలెక్టర్ కె.మాధవీలత కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మహా సభలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీజీఅండ్‌బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు పాల్గొన్నారు.



# పర్యావరణ రక్షణ సమష్టి బాధ్యత

- ఎంపీ భరత్ రామ్, సినీనటి ప్రాచీ టెహలాన్
- ఉత్సాహంగా గో గ్రీన్ చాలెంజ్

రాజమహేంద్రవరం సిటీ: పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని, ముఖ్యంగా యువత కీలక భాగస్వాములు కావాలని ఎంపీ భరత్‌రామ్, బాలీవుడ్ నటి, నెట్‌బాల్ కామన్వెల్త్ ఇండియా టీమ్ మాజీ కెప్టె న్ ప్రాచీ టెహలాన్ పిలుపు నిచ్చారు. రాజమ హేంద్రవ రం ఏపీఏ రోడ్డులో శనివారం నిర్వహించిన యువత - హరిత గో గ్రీన్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా డివైడర్లలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రాచీ టెహలాన్ మాట్లాడుతూ ఇది సమాజానికి ఎంతగానో ఉపయోగపడే అద్భుత కార్యక్రమమన్నారు. తన స్వయంగా మొక్క నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపీ భరత్ ఈ కార్యక్రమం మహోద్యమంగా చేపట్టడాన్ని ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు.

**హరిత నగరమే లక్ష్యం**

ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో నగరంలో గో గ్రీన్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్టు తెలిపారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, సంరక్షించాలన్నారు. రాజమహేంద్రవరాన్ని అందమైన హరిత నగరంగా తీర్చిదిద్దాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధికి మరో పేరు ఎంపీ మార్గాని భరత్ రామ్ అని అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా ఇటువంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మొక్క నాటి, నీరు పోస్తున్న ఎంపీ భరత్ రామ్, సినీ నటి ప్రాచీ టెహలాన్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు

# జగనన్న సురక్షకు విశేష ఆదరణ

- నియోజకవర్గంలో 1,00,144 సర్టిఫికెట్ల అందజేత
- వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా జూలై ఒకటి నుంచి 31 వరకూ నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికోసం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను మోసగించారని ఆరోపించారు.

**ధ్రువీకరణ పత్రాల పంపిణీ**

జగనన్న సురక్ష ద్వారా పెద్ద ఎత్తున ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారని చందన నాగేశ్వర్ తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో 1,00,040 కుటుంబాలను సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు సర్వే చేయగా, 75 జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించారన్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం 1,00,767 దరఖాస్తులు రాగా, 1,00,144 మందికి పత్రాలను అందించారన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు. జగనన్న సురక్షను విజయవంతం చేసిన కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, వివిధశాఖల అధికారులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, పార్టీ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు అందరికీ చందన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గిరజాల వీర్రాజు (బాబు), మింది నాగేంద్ర, రాష్ట్ర ఖాదీబోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, జిల్లా వైఎస్సార్‌టీయూసీ, దివ్యాగుల సెల్ అధ్యక్షులు ముద్దాల అను, ముత్యాల పోసికుమార్, హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, హుకుంపేట సొసైటీ చైర్మన్ బొప్పన సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్లు తాడాల చక్రవర్తి, తాటికొండ విష్ణు, పార్టీ నాయకులు అంగాడి సత్యప్రియ, పెయ్యల రాజేష్, పెనుమాక సునీల్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్

## లాక్‌లైన్ ప్రాంత వాసులకు ఇళ్ల పట్టాలు

ధవళేశ్వరం: లాక్‌లైన్ ప్రాంత వాసులకు త్వరలో ఇళ్ల పట్టాలను అందజేస్తామని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్, రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. ధవళేశ్వరంలోని లాక్ లైన్ క్వార్టర్స్ ప్రాంతంలో శనివారం ఆయన పర్యటించారు. 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నామని ఇళ్ల పట్టాల కోసం అనేక వినతులు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి ఇంటి పట్టాను అందజేస్తామని తెలిపారు. ఇక్కడ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ తాటికొండ విష్ణుమూర్తి, హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షబ్బర్ బాషా, స్థానిక నాయకులు శ్రీరంగం బాలరాజు, మోర్త పావనమూర్తి, గోడి అనిల్ కుమార్, గోలి దేవకుమార్, ఒంటిద్దు కృష్ణ, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, సాధనాల చంద్రశేఖర్ (శివ), తోరాటి ప్రభాకరరావు, ఎల్వీ ప్రసాద్, చాటకాల చంటి, తలారి వరప్రసాద్ పాల్గొన్నారు.

## జీవకారుణ్య సంఘం అభివృద్ధికి కృషి

రాజమహేంద్రవరం సిటీ: గౌతమీ జీవకారుణ్య సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపునిచ్చారు. ఆ సంఘానికి దేవదాయ, ధర్మదాయ శాఖ నియమించిన నూతన పాలకవర్గంతో శనివారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. సంఘ చైర్మన్‌గా బర్రే కొండబాబు, పాలకవర్గ సభ్యులుగా తమ్మిశెట్టి రాధిక, పైడా ఉష, అనంతలక్ష్మి, వీర వెంకటేశ్వరరావు, నాగులపల్లి దేవి, బత్తిన అన్నవరం, చల్లంగి ఏడుకొండలు, వెంకట రఘునందన్ ప్రయాణ స్వీకారం చేశారు. సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, పార్టీ నాయకులు టీకే విశ్వేశ్వరరెడ్డి, మార్తి లక్ష్మి, పాలిక శ్రీను ఈఓ కే విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు జక్కంపూడి రామ్మోహనరావు జయంతి


ధవళేశ్వరం: మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతిని ఆదివారం ధవళేశ్వరం బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు సాధనాల చంద్రశేఖర్ (శివ) తెలిపారు. ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

## పారా లీగల్ వలంటీర్లకు అవగాహన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): న్యాయసేవాధికార సంస్థల్లో పారా లీగల్ వలంటీర్లకు శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పారా లీగల్ వలంటీర్లకు చట్టాలపై, న్యాయసేవాధికార సంస్థల న్యాయసేవలపై పూర్తి అవగాహన అవసరమన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవలు అందించడంలో పారా లీగల్ వలంటీర్ల పాత్ర చాలా కీలకమన్నారు. లోక్ అదాలత్ చైర్మన్ ఏ.గాయత్రి దేవి ప్లాపస్ విధులను వివరించారు.

## తల్లిపాలపై అవగాహన సదస్సు

ప్రకాశం నగర్: వీ స్టార్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం బ్రెస్ట్ ఫీడింగ్ శిబిరం నిర్వహించారు. ఇంటర్ నేషనల్ బ్రెస్ట్ ఫీడింగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వీస్ ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ డి.లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రసూతి సంక్షరణ సేవలు, సమాచారం కోసం 91177 78777 సంప్రదించాలని కోరారు.



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లక్ష్మి

## తుపాకీతో సంచరిస్తున్న వ్యక్తి అరెస్టు

కడియం: జేగురుపాడు శివార్లలో లోకల్‌మేడ్ సింగిల్‌బోర్ తుపాకీతో సంచరిస్తున్న ఎం.దుర్గారావును కడియం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ తుపాకీని పక్షులను వేటాడేందుకు వినియోగిస్తున్నాడు. తుపాకీతో పాటు గన్ పౌడర్, పది సైకిల్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కుయ్యేరుకు చెందిన దుర్గారావు వేమగిరిలో నివాసం ఉంటున్నాడు.

## ముసలమ్మ అమ్మవారికి పూజలు

కడియం: కడియపులంకలోని ముసలమ్మవారి ఆలయాన్ని విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి షణ్ముఖశర్మ శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువా, పూలమాలలు, పూలకిరీటంతో సత్కరించారు. గ్రామంలోని పురాతన పల్లాలమ్మరి ఆలయాన్ని కూడా సిద్ధాంతి పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

## బీసీ సబ్‌ప్లాన్‌తోనే మహిళలకు న్యాయం

రాజమహేంద్రవరం సిటీ: మహిళల బిల్లులో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసినప్పుడే బీసీ మహిళలకు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడుతూ మహిళా బిల్లులో బీసీ సబ్ ప్లాన్ కల్పించాలని గత నెల 24న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళలతో నిర్వహించిన ధర్నాకు విశేష స్పందన లభించిందన్నారు. బీసీ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్‌కుమార్, లాలాచెరువు సత్యనారాయణ, కె.సుభాషిణి, కదలి సత్యనాయణ, మట్టా లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి నిరంతర కృషి

- ఎంపీ భరత్‌రామ్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్
- 48 డివిజన్‌లో గడప గడపకూ..

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందని ఎంపీ మార్గాని భరత్ రామ్, సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో శనివారం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అర్జరపు వాసు ఆధ్వర్యంలో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం రూ. రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ పాలన ప్రజల ముంగిటకు వచ్చిందన్నారు. ప్రజలు సమస్యలను తెలియజేస్తే, తక్షణమే పరిష్కార చర్యలు చేడతామన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, కొత్త విజయ రాజ్యలక్ష్మి, నక్కా శ్రీ నగేష్ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): ఆజాదీకా అమృత్ మహోత్సవం సందర్భంగా మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా నిర్వహించే మేరీ మట్టి మేరే దేశ్ (నా భూమి - నా దేశం) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీహెచ్ శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆవరణలో పంచాయతీ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 20 వరకు జిల్లాస్థాయిలో, 16 నుంచి 25 వరకు రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుంచి 30 వరకూ వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలను భాగస్వామ్యం చేయ్యడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీజీ అండ్‌బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు.

**కార్యక్రమాల వివరాలు**

- 9 న ప్రారంభ వేడుక, శిలాఫలకాన్ని దేశానికి అంకితమివ్వడం
- 10న పంచప్రాన్ ప్రతిజ్ఞ ఒకటో సెల్ఫీ (శిలాఫలకం దగ్గర). ఈ కార్యక్రమంలో ప్రజలు పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయాలి. పంచప్రాన్ భావనను సమగ్ర పరిచేందుకు ప్రతిజ్ఞ చేసేటప్పుడు మట్టి దీపాన్ని చేతిలో ఉంచుకోవాలి.
- 11న సచివాలయ పరిధిలో 75 మొక్కలను నాటాలి.
- 14న వీరులకు నిర్వచనం : ఎవరైతే దేశం కోసం అత్యున్నత త్యాగం చేశారో వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించే కార్యక్రమం
- 15న రోడ్లకు ఇరువైపులా ఉన్న అంగళ్లకు, చెట్లకు జాతీయ జెండాలు ప్రదర్శించి దేశభక్తిని చాటాలి.
- 16న మండల, పురపాలక, నగరపాలక సంస్థల స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ.

## ప్రశ్నలనిధి రచయితగా దుర్గాప్రసాద్

కంబాలచెరువు: స్థానిక కంటిపూడి రామారావు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులుగుర్త దుర్గాప్రసాద్ పాఠ్య పుస్తక రచయితగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత అకాడమీ సంచాలకుల నుంచి ఉత్తర్వులు అందినట్టు ఆయన శనివారం తెలిపారు. తెలుగు సంస్కృత అకాడమీ ద్వారా పోటీ పరీక్షలకు ప్రశ్నల నిధిని తయారు చేయడం కోసం ఈ ఎంపిక జరిగిందన్నారు. గణితం సబ్జెక్టులో ప్రశ్నల నిధిని రూపొందిస్తానున్నామన్నారు. పాఠ్యపుస్తక రచయితగా ఎంపికైన దుర్గాప్రసాద్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం, ఉప విద్యాశాఖాధికారి ఎం.తిరుమల దాస్, అర్బన్ రేంజ్ డీవై బి.దిలీప్ కుమార్, అర్బన్ మండల ఎంఈవో రజని అభినందించారు.

## క్రైస్తవుల శాంతిర్యాలీ

కడియం: మణిపూర్‌లో జరుగుతున్న దాడులను నిరసిస్తూ కడియం మండల పాస్టర్స్ ఫెలోషిప్, క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఎం.కరుణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పరంజ్యోతి మాట్లాడుతూ బాధితులకు తక్షణం న్యాయం చేయాలని, నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కడియం హైస్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుంది. అనంతరం తహసీల్దార్ ఎం.సుజాతకు వినతిపత్రం అందజేశారు.